



# అధ్యయనాలతో ... అటకెక్కించే కుట్ర..!

## సూపర్ సిక్స్ హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ప్రజల డిమాండ్

'నేను మారిన మనిషిని, నేనేంటో, నా అనుభవం ఏంటో చూపిస్తా, ప్రజాసంక్షేమమే నా ధ్యేయం' ఇవన్నీఎన్నికల ముందు చంద్రబాబునాయుడు చెప్పిన మాటలు. పాపం జనం కూడా నిజంగా చంద్రబాబు మారిపోయాడేమో... జగన్ కంటే ఇంకా మెండుగా పథకాలు ఇచ్చేస్తాడేమో అనుకుని ఓట్లు వేసి గెలిపించారు. ముఖ్యమంత్రి అయ్యాక చంద్రబాబు తాను ఎప్పటికీ మారని మనిషినని తన నిజస్వరూపం బయట పెట్టుకున్నారు. సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి సీఎం కుర్చీ ఎక్కిన ఆయన.. వంద రోజులు అవుతున్నా ఒక్క పథకం అమలు చేయకపోగా.. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే భయమేస్తోందని అసెంబ్లీ సాక్షిగా బేలతనం ప్రదర్శించడం చూసిన ప్రజలు తాము మరోసారి మోసపోయామనే అభిప్రాయానికి వచ్చేశారు. పథకాల అమలుకు రోడ్ మ్యాప్, అధ్యయనాలు అంటూ కాలయాపన చేస్తూ అటకెక్కించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తోంది. – సాక్షి నెట్‌వర్క్

### నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారు..?



కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగభృతి కోసం ఎలాంటి ప్రతిపాదనలు చేయలేదు. అలాగే 20 లక్షల ఉద్యోగాల నియామకాలు చేపడతామన్నారు. ఆ హామీ కార్యరూపం దాల్చేలా చూడాలి.చంద్రబాబు గతంలో కూడా రూ.2వేల నిరుద్యోగభృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. అప్పుడు ఎన్నికలకు కొద్ది నెలల ముందు మాత్రమే అమలు చేశారు. అయినా మరోసారి ఆయన్ని నమ్మి యువత ఓట్లు వేశా రు. తక్షణమే నిరుద్యోగ భృతి పంపిణీ ప్రారంభించాలి.

– చందక చంద్రశేఖర్, గుర్ల మండల కేంద్రం

## బాబు.. ఏదీ జవాబు?

### కాలయాపన ఎందుకు..?



మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. టికెట్ తీసుకోకుండా ఎక్కడికైనా వెళ్లవచ్చని చెప్పారు. ఇంత వరకూ ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు ఊసెత్తలేదు. ఇదిగో అదిగో అంటూ..అధ్యయనాలు అంటూ కాలక్షేపం చేస్తున్నారు. హామీ ఇచ్చినప్పుడు తెలియదా, ఇప్పుడు అధ్య యనాలు అంటూ ఎందుకు కాలయాపన చేస్తున్నారో చెప్పాలి.

– ఎం.యామినీదేవి, కృష్ణాపురం సర్పంచ్, ఎస్. కోట మండలం.

### మోసం చేసే తీరే కనిపిస్తోంది...



ఏటా ప్రతీ ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చంద్రబాబు ఇచ్చిన హా మీ త్వరగా అమలు చేయాలి. హామీలు అమలు చేసే అలవాటు చంద్రబాబుకు లేదన్నది గతంలో ఆయన పాలన చూసిన వారికి అర్థమవుతుంది. ఇప్పుడూ గతంలో మాదిరిగానే మోసంచేసే తీరే కనిపిస్తోంది. సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటి కూడా ఇంకా ప్రతిపాదనలోకి రాలేదు. – ఎన్ని సీత, మెరకముడిదాం

### ఎదురు చూస్తున్నాం..



కూటమి అధికారంలోకి వస్తే రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి నాట్లు వేయడం పూర్తయింది. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదు. పెట్టుబడి సహాయం ఎప్పుడు ఇస్తారా అని ఎదురు చూస్తున్నాం.

– వినసగిరి శంకర్, యాదిక గ్రామం, మెరకముడిదాం మండలం

### తల్లికి వందనం ఎప్పుడు..?



స్కూల్‌కు వెళ్లే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికీ తల్లికి వందనం పేరుతో ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. నా ఇద్దరు పిల్లలో ఒక పిల్లోడు ప్రభు త్వ,మరో అబ్బాయి ప్రైవేటు స్కూల్‌లో చదువుతున్నారు. స్కూళ్లు తెరిచి వందరోజులు గడిచి పోయాయి.ప్రభుత్వం ఇంతవరకు తల్లికి వంద నం సొమ్ము ఇవ్వలేదు. పుస్తకాల కొనుగోలు, ఇ తర ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నాం. జగ న్ ప్రభుత్వంలో సకాలంలో అమ్మఒడి డబ్బులు వేసే వారు.

– కోన లీలావతి, బక్కునాయుడుపేట, వేపాడ మండలం

### ఊరూరా ఊదరగొట్టారు...

సూపర్ సిక్స్ హామీలపై కూటమి నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల సమయంలో ఊరూరా సభలు పెట్టి ఊదరగొట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రతీ రైతుకు ఏటా పెట్టుబడి సహాయంగా రూ. 20 వేలు అందజేస్తామని, స్కూల్‌కి వెళ్లే ప్రతి బిడ్డకూ తల్లికి వందనం పేరుతో రూ.15 వేలు ఇస్తామని, ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని, 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేల నిరుద్యోగభృతి ఇస్తామని, 19 నుంచి 59 సంవత్సరాల లోపు మహిళలకు నెలకు రూ. 1,500 ఖాతాలో జమ చేస్తామని, మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం క ల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలు అమలు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తుండడంతో కూటమి ప్రభుత్వంపై ప్రజలు మండిపడుతున్నారు.



సూపర్ సిక్స్ హామీలపై ఎమ్మెల్యే కళా వెంకటరావు ఈనాడుకు ఇచ్చిన ఇంటర్వ్యూ



ఎన్నికల ప్రచారంలో భాగంగా బొండపల్లిలో జరిగిన మహిళా సభలో సూపర్ సిక్స్ హామీలను వివరిస్తున్న, చంద్రబాబు


### నిరుద్యోగ భృతి

- చీపురుపల్లి నియోజకవర్గంలో మొత్తం నిరుద్యోగ యువత: 56,396
  నెలకు ప్రభుత్వం నుంచి రావాల్సింది: రూ.16,91,88,000
- ఎస్.కోట నియోజకవర్గంలో యువత: 71,792
  నెలకు ప్రభుత్వం నుంచి రావాల్సింది రూ.21,53,76,000
- గజపతినగరంలో నియోజకవర్గంలో యువత: 40,234
  నెలకు ప్రభుత్వం నుంచి రావాల్సింది: రూ.12,07,02,000




### అన్నదాతా సుఖీభవ

- చీపురుపల్లి నియోజకవర్గంలో రైతుల సంఖ్య: 48,605
  ఏడాదికి ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు : రూ.97,21,00,000
- ఎస్.కోట నియోజకవర్గంలో రైతుల సంఖ్య : 46,392
  ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు :రూ.92,78,40,000
- గజపతినగరం నియోజకవర్గంలో రైతుల సంఖ్య: 48,397
  ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు: రూ.96,79,40,000



### మహిళలకు ఉచిత బస్సు

- చీపురుపల్లి నియోజకవర్గంలో మొత్తం మహిళలు: 1,07,550
- ఎస్.కోట నియోజకవర్గంలో మహిళలు: 1,22,246
- గజపతినగరం నియోజకవర్గంలో మహిళలు: :101,648



### మహిళకు నెలకు రూ.1500 సాయం

- చీపురుపల్లి నియోజకవర్గంలో 19 నుంచి 59 ఏళ్ల వయస్సు గల మహిళలు: 85,958
  నెలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు : రూ.12,89,37,000
- ఎస్.కోట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 1,04,476 మంది మహిళలు
  నెలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రూ.15,67,14,000
- గజపతినగరం నియోజకవర్గంలో మహిళలు 1,01,648 మంది
  నెలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రూ.15,24,72000





### ఉచిత గ్యాస్ సిలిండర్లు

- చీపురుపల్లి నియోజకవర్గంలో ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులు : 60,124
- ఎస్.కోట నియోజకవర్గంలో ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులు: 71,792
- గజపతినగరం నియోజకవర్గంలో ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులు: 90,256



### నెలకు రూ.1,500 ఇవ్వాల్సిందే



కూటమి అధికారంలోకి వస్తే 19 నుంచి 59 ఏళ్లలోపు మహిళలందరికీ నెలకు రూ.1,500 ఇ స్తామని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేష్‌తో పాటు కూటమి నాయకులు ఎన్నికల సభల్లో ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ అంటూ కూటమి నేతలు ఇళ్ల వద్దకు వచ్చి గొప్పలు చెప్పారు. కుర్చీ ఎక్కి న తర్వాత హామీల సంగతి మరచిపోయినట్లు ఉన్నారు. మహిళలకు నెలకు రూ.1,500 అందించే పథకం గురించి ప్రభుత్వం ఎక్కడా ఎలాంటి ప్రకటనా చేయలేదు. పథకం ఎప్పుడు అమలు చేస్తారా అని మహిళలు ఎదురు చూస్తున్నారు.

– బోడసింగి జ్యోతి, బోడసింగిపేట, బొండపల్లి మండలం

## జగన్ చెప్పారు.. చేశారు..

### జగన్ పాలనలో భరోసా...



జగన్ అమలు చేసిన పథకాలు పేదలు, రైతులు, అన్ని వర్గాలకు భరోసాగా నిలిచేవి.సీజన్ల వారీగా రైతు భరోసా సహాయం ఏటా సకాలంలో అందించే వారు. ఇతర పథకాలూ అందేవి. కూటమి అధికారంలోకి వస్తే సాగు పెట్టుబడి సహాయం ఏడాదికి రూ.20వేలు ఇస్తామన్నారు. ఖరీఫ్ వరినాట్లు పూర్తయినా ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు సహాయం అందించలేదు. గత ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించి ఆదుకుంటే...ఈప్రభుత్వం రైతులను విస్మరిస్తోంది. రైతులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి. – పొండ్రంకి సూర్యప్రకాష్, రైతు, పిడిశీల, గజపతినగరం మండలం

### ఠంచన్‌గా జమచేసేవారు..



జగనన్న ప్రభుత్వంలో అమ్మఒడి పథకం డబ్బులు చెప్పిన తేదీకి ఠంచన్‌గా బ్యాంకు ఖాతాలో జమచేసేవారు. నాకూతురు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతోంది. కూలీనాలీ చేసుకుంటున్న మాకు జగనన్న ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం పాప చదువుకు ఉపయోగపడేది.కూటమి ప్రభుత్వం రాగానే తల్లికివందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు ఇస్తామన్నారు. పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలవుతున్నా నేటికీ డబ్బులు ఎప్పుడు జమచేస్తారో చెప్పడం లేదు.

– కోలా నందిని, ఆకులసీతంపేట, వేపాడ మండలం

### రైతు భరోసా

రైతుభరోసా పథకం కింద ఒక్కో ఏడాది రైతులకు అందిన సాయం

- చీపురుపల్లి నియోజకవర్గంలో లబ్ధిపొందిన రైతులు: 36,877
  అందిన సాయం: రూ.49.78 కోట్లు
- ఎస్.కోట నియోజకవర్గంలో లబ్ధిపొందిన రైతులు : 46,392
  అందిన సాయం:రూ.40.16 కోట్లు
- గజపతినగరం నియోజకవర్గంలో లబ్ధిపొందిన రైతులు: 48,397
  అందిన సాయం: రూ.43.25 కోట్లు



### అమ్మఒడి (ఒక్కో ఏడాది అందిన సాయం)

- చీపురుపల్లి నియోజకవర్గంలో లబ్ధిదారులు : 26,659
  అందిన సాయం: రూ.39.98 కోట్లు
- ఎస్.కోట నియోజకవర్గంలో లబ్ధిదారులు: 28,489
  అందిన సాయం: రూ.42.73 కోట్లు
- గజపతినగరం నియోజకవర్గంలో లబ్ధిదారులు: 46,716
  అందిన సాయం: రూ.70.07 కోట్లు




### జగన్ సీఎంగా ఉంటే..

జగన్ ప్రభుత్వంలో రైతుభరోసా సహాయం సకాలంలో అందేది.ఆ డబ్బులుఎరువులు,విత్తనాలకు ఉపయోగపడేవి.జగన్ హయాంలో నాకు రూ.54వేలు అందింది. ఖరీ ఫ్ వరినాట్లు పూర్తయ్యాయి. కూటమి ప్ర భుత్వం ఇంకాసహాయం అందజేయలేదు. జగన్ సీఎంగా ఉండి ఉంటే ఈపాటికే డబ్బులు అందేవి.

– గుల్లిపల్లి అప్పలరాజు, శ్రీరాంపురం, ఎల్.కోట మండలం



### ఏటా అమ్మఒడి అందేది..

కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంలో భా గంగా ఇంతవరకు సహాయం అందించలేదు. మా ఇద్దరు పిల్లలనూ ప్రభుత్వపాఠశాలలోనే చదివిస్తున్నాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమ్మఒడి డబ్బులు ఏ టా చెప్పిన సమయానికి జమచేసేవా రు. ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేయాలి. – కొత్తకోట శ్యామల, అర్తమూరు, గరివిడి మండలం



### జగన్‌లా క్యాలెండర్ ప్రకటించాలి..

జగన్ సీఎంగా ఉన్నప్పుడు సంక్షేమ పథకాల క్యా లెండర్ ముందుగానే ప్రకటించేవారు. సమయానికి పథకాల డబ్బులు ఖాతాల్లో జమ చేసేవారు. గతంలో రైతు భరోసా సహాయం సకాలంలో అందేది. ఈ ఏడాది ఖరీఫ్‌కు సంబంధించి కూటమి ప్రభుత్వం పెట్టుబడి సహాయం ఇంకా అందించలేదు.

– మామిడి రామారావు,వంగర దత్తిరాజేరు మండలం





### ఏడాదికి రూ.18,500 అందేది..



జగన్ ప్రభుత్వంలో ఏడాదికి రూ.18,500 చెప్పిన అందేది. ఆ డబ్బులు మాకెంతో ఉపయోగపడేవి. తాము అధికారంలోకి వస్తే 19 నుంచి 59 ఏళ్ల లోపు మహిళలందరికీ నెలకు రూ.1,500 చొప్పున ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పు డు రూపాయి కూడా రావడం లేదు.ఆ పథకం ఊసే లేకపోవ డం అన్యాయం.

– ఎత్తుల పైడితల్లి, వెదుల్లవలస, గరివిడి మండలం

## క్లుప్తంగా

### రైతు సేవా కేంద్రంలో తనిఖీలు

బొండపల్లి: మండలంలోని గరుగుబిల్లి రైతు సేవా కేంద్రాన్ని జేసీ సేతు మాధవన్ బుధవారం తనిఖీలు చేశారు. ఈ-క్రాప్, ఈకేవైసీ నమోదు వివరాలను వీఏఏను అడిగి తెలుసుకొన్నారు. ఈనెల 23వ తేదీలోగా ఈ-క్రాప్, ఈకేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు,ఏడీఏ మహరాజన్, ఏఓ మల్లికార్జున్, హెచ్ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### పీజీ ప్రవేశాలకు రెండో విడత కౌన్సెలింగ్

చీపురుపల్లి: స్థానిక ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు రెండో విడత కౌన్సిలింగ్ ప్రారంభమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి. కృష్ణాజీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సులు అందు బాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రవేశాల కోసం ఈనెల 19 వరకు రిజిస్ట్రేషన్ చేసుకు న్న విద్యార్థులు ఈనెల 23 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవచ్చునని స్పష్టం చేశారు.

## వైద్యఖర్చుల కోసం ఆర్థిక సహాయం

మెరకముడిదాం: మండలంలోని నరసయ్యపేట గ్రామానికి చెందిన రెడ్డి రామారావు కుమార్తె వసంత నూజివీడులో ట్రిపుల్ ఐటీ చదువుతోంది. ఈమె కొద్దిరోజులుగా నరాల బలహీనత సమస్యతో విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. చికిత్సకు లక్షల రూపాయ ల్లో ఖర్చు అవుతోంది. బాధితురాలి వైద్య ఖర్చుల నిమిత్తం ఆమె తండ్రి రామారావు స్నేహితులైన మాజీ ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు, టి.వి.వి.డి.ప్రసాద్, వక్కలగడ్డి నాగరాజు, తాడ్డి రమేష్, నాజాన మహేష్, హరి తదితరులంతా కలిసి లక్షరూపాయలు సహాయం చేశారు. విశాఖపట్నంలోని ఆస్పత్రిలో బాధితురాలిని బుధవారం పరామర్శించి నగదు అందజేశారు.


బాధితురాలు వసంతను పరామర్శిస్తున్న సన్యాసినాయుడు, తదితరులు

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

చీపురుపల్లి:

పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు అన్నారు. 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో భాగంగా పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ర్యాలీని ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ ప్రారంభించారు. పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని, మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, టీడీపీ నాయకులు కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, దన్నాన రామచంద్రుడు, రౌతు కామునాయుడు, జనసేన నాయకులు విజనగిరి శ్రీను, కోట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

## సంక్షిప్తంగా...

### నేడు ఉపాధి పనులపై సమావేశం

గంట్యాడ: ఉపాధి పనుల ఆమోదం కోసం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ వై.భవానీ బుధవా రం ఓప్రకటనలో తెలిపారు. మండలంలో ఇటీవల గ్రామసభలు నిర్వహించి తీర్మానించిన పనులపై చర్చించి, ఆమోదించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరు కావాలని కోరారు.

### రక్తదాన శిబిరం

చీపురుపల్లి: ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 102 మంది యువకులు రక్తదానం చేశారు.

### భూసేకరణ పనుల పరిశీలన

గజపతినగరం: స్థానిక రైల్వే స్టేషన్ నుంచి హైవే వరకు రోడ్డు నిర్మాణం, అలాగే మరుపల్లిలో మూడో రైల్వే లైన్ నిర్మాణం కోసం సేకరించిన భూములను జేసీ సేతు మాధవన్ బుధవారం పరిశీలించారు. పురిటిపెంట,మరుపల్లి గ్రామాల రెవెన్యూ పరిధిలోసేకరించిన భూములకు సంబంధించిన రికార్డులు, మ్యాప్‌లను పరిశీలించారు.రైతులు, భూహక్కుదారుల సమక్షంలోనే భూసేకరణ చేయాలని, ఎలాంటి తప్పులూ జరగకూడదని రైల్వే, రెవెన్యూ అధికారులకు సూచించారు.తహసీల్దార్ రత్నకుమార్, ఇన్‌చార్జి ఆర్ఐ మురళి పాల్గొన్నారు.

### నివేదికలు సిద్ధం చేయండి

గజపతినగరం: ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఉపాధి హామీ పథకంలో భాగంగా లబ్ధిదారులకు వేతనాల రూపంలో చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులకు సంబంధించిన నివేదికలను తక్షణమే సిద్ధం చేయాలని ఉపాధి అధికారులను ఎంపీడీఓ కిశోర్‌కుమార్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గృహనిర్మాణశాఖ ఇంజినీరింగ్, ఉపాధి హామీ పథకం అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో జగనన్న కాలనీ,ఇతర ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం ద్వారా మొత్తం కోటి రూపాయల వరకు చెల్లించాల్సి ఉందన్నారు. గృహనిర్మాణ శాఖ డీఈ మరడాన సత్యనారా యణ, ఏఈ సీహెచ్.సత్యనారాయణ, ఏపీఓ సీహెచ్.రామారావు పాల్గొన్నారు.

### స్టాఫ్ నర్సుల ధర్నా

గజపతినగరం: జీఓ నంబర్ 115ను రద్దు చేయడంతో పాటు తమను రెగ్యులర్ చేయాలని స్థానిక ఏరియా ఆస్పత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు, జీఎన్ఎంలు బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకొర జీతా లతో గత కొన్నేళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తు న్న తమను రెగ్యులర్ చేయకుండా, ఇప్పుడు తమ స్థానాల్లో సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలను నియమించేందుకు జీఓ ఇవ్వడం అన్యాయమని వాపోయారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో ప్రస్తుతం పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు.

### సార్వత్రిక విద్య ఓ వరం

చీపురుపల్లి: వివిధ కారణాలతో మధ్యలో చదువు మానేసిన వారికి సార్వత్రిక విద్య ఓ వరమని, సార్వత్రిక విద్యా పీఠం ద్వారా నిర్వహిస్తున్న ప్రవేశాలను అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని డీఈఓ ఎన్.ప్రేమ్‌కుమార్ సూచించారు. సార్వత్రిక విద్యలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సార్వత్రిక విద్యావిభాగం ఆధ్వర్యంలో బుధవారం ఆవి ష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతూ మధ్యలో ఆపేసిన ఎంతో మందికి సార్వత్రిక విద్యాపీఠం ద్వారా మళ్లీ చదువుకుని,ఉద్యోగాలు ఉపాధి పొందేందుకు అర్హత సాధించే అవకా శం కల్పి స్తున్నట్లు చెప్పారు. పాఠశాల హెచ్ఎం కె. చంద్రశేఖర్, సార్వత్రిక విద్యాపీఠం జిల్లా కో-ఆర్డినేటర్ టి.సన్యాసిరాజు,స్థానిక పాఠశాల కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయమే మేలు

వేపాడ: తక్కువ పెట్టుబడితో సాగే ప్రకృతి వ్యవసాయమే అన్ని విధాలా మేలని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్(డీపీఎం) ఆనందరావు అన్నారు. సోంపురం, జగ్గయ్యపేట గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న వరి పంటను, తెగుళ్లు, చీడపీడల నివారణకు రైతులు తయారు చేస్తున్న కషాయాలను ఆయన పరిశీలించారు. రైతులకు ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రసాయన ఎరువులు, పురుగు మందులకు బదులు సేంద్రియ ఎరువులు, కషాయాలు వినియోగించడం వల్ల పెట్టుబడి ఆదా అవుతుందని, పంట దిగుబడి కూడా బాగుంటుందన్నారు. అలాగే జిల్లేడు ద్రావణం తయారీ, దాని ఉపయోగం, వినియోగంపై అవగాహనకల్పించారు. కొత్తవలస డివిజన్ వ్యవసాయశాఖ ఏడీఏ ఎల్.విజయ, ఏఓ సి.బి. యశ్వంతరావు, ప్రకృతి వ్యవసాయ ఎంటీ సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.